RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 134 గురువారం, సెప్టెంబర్ 11 2025, పేజీలు - 8 వెల : 3/-




## దేశాభివృద్ధికి కృషి చేస్తా- ప్రజాస్వామ్యంలో

# అధికార, ప్రతిపక్షాలు రెండూ అవసరమే

**న్యూ ఢిల్లీ :** నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తన విజయంపై రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడారుఇది ప్రతి భారతీయుడి విజయంగా అభివర్ణించారు. ఉపరాష్ట్రపతిగా దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రకటించారు. అందరం కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ సంకల్పం వికసిత భారత్ సాధించాలంటే ప్రతి విషయంలో రాజకీయాలు చేయకూడదన్నారు. అలాగే, ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ సమానంగా అవసరమని, ఇవి ఒకే నాణానికి రెండు వైపులని వ్యాఖ్యానించారు."2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలంటే, ప్రతి విషయంలోనూ రాజకీయాలు చేయకూడదు. ఇకపై మనం అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. నా కొత్త బాధ్యతలో దేశ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తాను. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు రెండూ ముఖ్యమైనవి. అవి ఒకే నాణానికి రెండు వైపుల లాంటివి. ప్రజాస్వామ్య ప్రయోజనాలు పరిగణనలోకి ముందుకుసాగుతాను"- సీపీ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతిజాతీయవాద భావజాలం విజయంఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష ఇండియా కూటమి చేసిన ప్రచారాన్ని కూడా సీపీ రాధాకృష్ణన్ తనదైన శైలిలో



స్పందించారు. 'ఇండియా' కూటమి ఈ పోటీని ఒక సైద్ధాంతిక పోరాటంగా అభివర్ణించిందన్నారు. ప్రతి ప్రభుత్వ పదవికి కొన్ని ప్రాముఖ్యతలు, పరిమితులు ఉంటాయని, ఆ పరిధిలోనే పని చేయాల్సి ఉంటుందని సీపీ రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు. ఎన్నిక వరకే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత పాలిటిక్స్‌ను పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు."ప్రతి పదవి ముఖ్యమైనదే. ప్రతి పదవికి దాని సొంత పరిమితులు ఉంటాయి. ఆ పరిధిలో ఉండి మనం పని చేయాలని అర్థం చేసుకోవాలి. అవతలి పక్షం (ఇండియా కూటమి) ఇది ఒక సైద్ధాంతిక పోరాటమని చెప్పింది. కానీ ఓటింగ్ సరళిని బట్టి చూస్తే, జాతీయవాద భావజాలం విజయం సాధించిందని మనకు అర్థమవుతుంది"-సీపీ రాధాకృష్ణన్ప్రధాని మోదీ, రాష్ట్రపతి అభినందనలుఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. ఫలితాలు విడుదలైన అనంతరం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, ప్రహ్లాద్ జోషి, జేపీ నడ్డాతో కలిసి రాధాకృష్ణన్ ఇంటికి మోదీ వెళ్లారు. అలాగే, ఎక్స్ ద్వారా కూడా మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించినందుకు సీపీ రాధాకృష్ణన్ జీకి అభినందనలు. ఆయన జీవితం ఎల్లప్పుడూ సమాజానికి సేవ చేయడానికి, పేదలను, అట్టడుగు వర్గాలను శక్తివంతం చేయడానికి అంకితమైంది. ఆయన ఒక గొప్ప ఉపరాష్ట్రపతిగా ఉంటారని, మన రాజ్యాంగ విలువలను బలోపేతం చేస్తారని, పార్లమెంటరీ చర్చను మెరుగుపరుస్తారని విశ్వసిస్తున్నాను అని మోదీ ట్వీట్ చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా సీపీ రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో ఆయనకు ఉన్న దశాబ్దాల అనుభవం దేశాభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ నుంచే

# జైత్రయాత్ర



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అక్టోబర్ చివరి వారం గానీ, నవంబర్ మొదటి వారంలో గానీ ఉంటుందని, ఈ ఎన్నికల్లో మెజార్టీతో తమ పార్టీ అభ్యర్థి గెలవాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇక్కడ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని అన్నారు. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాడు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు) అనుకుంటున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని..నెరవేర్చేందుకు అందరమూ కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించా రు. "ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజ లో ఉన్నాం. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి" అని కేటీఆర్ అన్నారు. మాగంటి సునీత మాట్లాడుతూ%%% తన భర్త దివంగత గోపీనాథ్ లాగే తనకూ అండగా ఉండాలని కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో తగ్గిన

# శిశు మరణాలు

**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టి వల్లే రికార్డు స్థాయిలో శిశు మరణాలు తగ్గాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో శిశు మరణాల రేటు రికార్డు స్థాయిలో తగ్గినట్లుగా తాజాగా నివేదికలు వెలువడ్డాయి.శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ నివేదిక-2023ప్రకారం.. 2013లో దేశవ్యాప్తంగా 40 పాయింట్లుగా ఉన్న శిశు మరణాల రేటు 2023 నాటికి 25 పాయింట్లకు తగ్గింది. తెలంగాణలో ఈ రేటు 18గా నమోదైంది. ఇది జాతీయ సగటు కంటే మెరుగైన వృద్ధి రేటు సాధించినట్లుగా అధికారులు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో శిశు మరణాల రేటు 44 నుంచి 28కి, పట్టణ ప్రాంతాల్లో 27 నుంచి 18కి తగ్గినట్లు శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ నివేదిక-2023లో తేలింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో భారీగా తగ్గిన శిశు మరణాల రేటుపై మాజీ మంత్రి హరీశ్ రావు ( ఎక్స్ '%శ%' వేదికగా పోస్టు పెట్టారు.2011-13లో తెలంగాణ శిశు మరణాల రేటు (41.2గా ఉండగా, 2021-23 నాటికి అది 18కి పడిపోయిందని హరీశ్‌రావు తెలిపారు.



ఇది చారిత్రాత్మకమైన 52 శాతం తగ్గుదలను సూచిస్తుందన్నారు. ఇది కేవలం కేసీఆర్ దూరదృష్టి మాత్రమేనని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, అమ్మ ఒడి వాహనాలు, తల్లి, బిడ్డ సంక్షేమ చర్యలు వేలాది ప్రాణాలను కాపాడాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఖాళీ వాగ్దానాలతో ప్రజలను మోసం చేసినప్పటికీ.. కేసీఆర్ దేశం గర్వించేలా ఉత్తమ ఫలితాలను అందించారని.. ఇదే నిజమైన తెలంగాణ మోడల్ అని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో చంద్రన్నతోనే

# అభివృద్ధి సాధ్యం



**(అనంతపురం):** సీఎం చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు మల తిప్పేస్వామి అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. మంగళవారం బాలాజీనగర్‌లోని టీడీపీ కార్యాలయంలో రొళ్ల మండలం అవినకుంట, జీజీహట్టి, దొడ్డేరి గ్రామాలకు చెందిన 20 చేరాయి.గుండుమలతి ప్పేస్వామి, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప సమక్షంలో వారు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని పనులకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అనేక మంది టీడీపీలోకి రావడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. అవినకుంట, జీజీ హట్టి, దొడ్డేరి గ్రామాలకు చెందిన వెంకటప్ప, సిద్దప్ప, ఉమేష్ తోపాటు 20కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, లక్ష్మీనారాయణ, నరసింహరాజు, భక్తర్, కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం

**నల్గొండ:** కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన (బుధవారం) మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందని ఆరోపించారు.రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో



కమిటీ రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## మేడారం జాతరపై

# రాజకీయం చేయొద్దు



**ములుగు జిల్లా:** మేడారం జాతరపై రాజకీయం చేయొద్దు.ములుగు జిల్లామేడారం మహా జాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఏబీఎన్ ఛానల్‌తో మంత్రి సీతక్క మాటాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మేడారం అభివృద్ధికి ముందు నుంచే ప్రణాళికలు చేస్తున్నారని మంత్రి సీతక్క తెలిపారు. గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు.మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండాచేస్తున్నట్లు సీతక్క పేర్కొన్నారు.

### భారీ హెచ్చరికలు జారీ



**హైదరాబాద్:** వాతావరణ శాఖ ఇప్పటికే పలు జిల్లాల్లో పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, భూపాల పల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలతో పాటు పిడుగులు సంభవించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించబడింది. 14వ తేదీ వరకు వర్షపాతం కొనసాగుతుందని హెచ్చరికల్లో వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోనూ వర్షం ఉపశమనం కలిగించిన ప్పటికీ, ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, ప్రాంతాల్లో నీటితో రహదారులు మునిగిపోయాయి. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చేవెళ్ల పట్టణంలో ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారింది. బాలికల పాఠశాలలో వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు కష్టాలు పడ్డారు.

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే

# ఉద్దేశం మోదీ, షాకు లేదు

**న్యూ ఢిల్లీ :** రాజ్యాంగాన్ని సురక్షితంగా ఉంచడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాలకు లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే ఆరోపించారు. గుజరాత్‌లోని జునాగఢ్‌లో విలేకరులతో మాట్లాడిన ఖర్గే, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ లాంటి వారి వల్లే దేశం ఐక్యంగా ఉందన్నారు. నేడు మరో ఇద్దరు వ్యక్తులు మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని కోరుకోవడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అనుకోవడం లేదని ఖర్గే ఆరోపించారు."ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడం సహజం. రాజ్యాంగాన్ని కాపాడడం, ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచడమే మా లక్ష్యం. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లాభాయ్ పటేల్ లాంటి గొప్ప వ్యక్తులు ఇక్కడే జన్మించి స్వాతంత్ర్యాన్ని సంపాదించారు. వీరిద్దరూ ఎంతో గౌరవప్రదమైన వ్యక్తులు. ఈ దేశం ఐక్యంగా ఉండడానికి కారణం ఈ ఇద్దరు వ్యక్తులే. కానీ మరో ఇద్దరు వ్యక్తులకు మాత్రం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉండడం ఇష్టం లేదు."మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడుఅటు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఫలితాలపై స్పందించిన ఖర్గే,



ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల యుద్ధమనేది సాధారణమని వ్యాఖ్యానించారు. తమకు మెజార్టీ లేదని, తమకు ఎన్ని ఉన్నాయో అన్ని ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌పై దర్యాప్తు జరగాలని కోరారు. "ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఒకవేళ ఇండీ కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరిగితే కచ్చితంగా దర్యాప్తు చేయించాలి. క్రాస్ ఓటింగ్ అనేది చాలా తీవ్రమైన అంశం. ఇప్పుడు మీరు చెబుతున్నది నిజమా కాదా అని శాస్త్రీయమైన విచారణ జరగాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు.అంతకుముందే ఇండీ కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్‌లో పోస్ట్ చేశార. "ఇండీ కూటమిలోని కొందరు ఎంపీలకు నా ధన్యావాదాలు. కొందరు వారి మనసాక్షి ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఓటు వేశారు. కానీ మా ఎన్డీఏ కుటుంబ సభ్యులు మాత్రం ఐక్యంగా ఉన్నారు. నిజమైన దేశభక్తుడు, సమర్థుడైన ఉపరాష్ట్రపతిని ఎన్నుకున్నందుకు అందరికి ధన్యావాదాలు." అని కేంద్ర మంత్రి కిరణ్? రిజిజు అన్నారు.రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువపార్లమెంటు ఉభయసభల్లో సీట్లు 788 ఉండగా రాజ్యసభలో ఆరు, లోక్‌సభలో ఒకటి ఖాళీగా ఉండటంతో 781 మందికి ఓటువేసే హక్కు లభించింది. కి చెందిన ఏడుగురు,4, శిరోమణి అకాలీదళ్‌కు చెందిన ఒకరు ఓటింగ్‌కు దూరంగా ఉండగా 769 మంది ఎంపీలకు ఓటింగ్ అవకాశం దక్కింది. పోలింగ్ ముగిసేటప్పటికి 767 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. చెల్లని ఓట్లు 15 చొప్పున ఉండగా చెల్లుబాటైన ఓట్లలో ఎన్డీయే అభ్యర్థికి 60.10శాతం, ప్రతిపక్షాల అభ్యర్థికి 39.89శాతం ఓట్లు వచ్చాయి. అయితే రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ రాగా, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆ మేరకు తగ్గాయి. ప్రతిపక్షాల వైపు ఉన్నవారు అభ్యర్థికి క్రాస్ ఓటింగు చేసినట్లు స్పష్టమవుతోంది. దాదాపు 40 మంది ఎంపీలు ఆత్మ ప్రబోధానుసారం ఓట్లువేశారని లోక్‌సభలో విప్ సంజయ్ జాయస్వాల్ చెప్పారు.

# తారా కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశము యొక్క విద్యా వ్యవస్థ పైన ఆధారపడి ఉంటుందని, నైపున్యలైన శ్రామికులు ఆ దేశంలో లభించడం అనేది ఆ దేశంలోని విద్యా విధానము పైన ఆధారపడి ఉంటుందని తెలిపినారు .ఒక దేశ అభివృద్ధి ఆ దేశ అక్షరాస్యతపై, ఆ దేశము విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి పై ఆధారపడి ఉంటుందని తెలిపినారు. అక్షరాస్యతా మరియు విద్యా రెండు వేరువేరని అక్షరాస్యత అంటే చదవడం రాయడం అని, విద్య అంటే చదవడం, రాయడంతో పాటు సమాజములోని పరిస్థితులను అర్థం చేసుకొని జీవించడం అని, ప్రపంచంలో అక్షరాస్యత తక్కువగా ఉన్న దేశాలు ఉన్నాయని, అక్షరాస్యతను పెంచి విద్యాభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ఇంకా ఎంతైనా ఉందని తెలిపినారు. విద్యావంతులైన సమాజం ఉన్న దేశము త్వరితంగా ఆర్థిక అభివృద్ధిని సాధిస్తుందని, అక్షరాస్యత అనేది విద్యలోక భాగమని, భారత దేశంలో కూడా అక్షరాస్యతను ఇంకా పెంచడానికి కృషి చేయాలని, మనము అందరము సమిష్టిగా ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలలో భాగస్వామ్యం కావలసిన అవసరం ఉందని తెలిపినారు. ఒక దేశము భవిష్యత్తు తరానికి ఏదైనా అందించాలంటే అది విద్యావంతులు కలిగిన సమాజమేనని అటువంటి విద్యావంతులను కలిగిన సమాజాన్ని నిర్మించే బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలిపినారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నిర్మల డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జోష్ణ, డాక్టర్ సుమతీదేవి అధ్యాపకులు డాక్టర్ అనురాధ దేవేందర్ అరుణ్ కుమార్ ఇతర అధ్యాపక బృందము పాల్గొన్నారు.

# బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



**(వాస్తవ తెలంగాణ పత్రిక ప్రతినిధి )పుల్కల్**
తెలంగాణ తొలి భూ పోరాట వీర వనిత నిజాం రజాకార్ల అరాచకాలకు నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడ. చాకలి ఐలమ్మ అని ఇసోజిపేట మాజీ సర్పంచ్ చాకలి ఎల్లయ్య అన్నారు ,బుధవారం నాడు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న ఐలమ్మ కాన్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు, బడుగు జీవుల ఆస్తిత్వాన్ని పరిరక్షించడానికి బంధు కు లు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు. ఆమె స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన అవశ్యకత ఉందన్నారు, చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి రాజకీయ హక్కులు ఉద్యోగాల అవకా శాలా .కోసమే సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకుగాను తెలంగాణ అసెంబ్లీలో రెండు బిల్లు లు ఏకగ్రీవంగా ఆమోదింప చేసింది అని ఆయన అన్నారు ,ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివనోల్ల గణపతి ,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు బేగరీ రవికుమార్ ,మాజీ వార్డ్ మెంబర్ తలారి యాదగిరి,చాకలి శేంకర్,చాకలి టిల్లు, చాకలి నాగరాజు, నిరడి శ్రీనివాస్ గౌండ్ల చిన్న కిషన్ గౌడ్, మురంగిపల్లి గంగారెడ్డి, దూదేకుల జావిద్ పాల్గొన్నారు

# ఎంల్ఏ లక్ష్మరెడ్డి ఆదేశాలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లి లో ప్రభుత్వ పాఠశాల వద్ద 80 లక్షల రూపాయల నిధులతో సి సి రోడ్డు పనులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు పనులు ప్రారంభించినారు .చిన్న చర్లపల్లి ప్రభుత్వ పాఠశాల రోడ్డు, పెద్ద చర్లపల్లి, లక్ష్మి నగర్ కలిపి 80 లక్షలు మంజూరు కావడంతో పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పర్యేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్, దప్పు గిరి బాబు, శివ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,, రాజు గౌడ్, భూపాల్ రెడ్డి, ఏళ్ల రెడ్డి ,బాల రాజు, కోటేశ్ రెడ్డి, రెడ్డి నాయక్ ,సురేష్ ,రాము, రవి, వినయ్, లోక్నాథ్, శివ, లక్ష్మణ్, విజయ్ పాల్గొన్నారు

# బి.టెక్ ఆటోమొబైల్ లో గోల్డ్ మెడల్ సాధించినా వెంగళ సుచిర్

**- ఆనందంలో.. వెంగళ మధుసూదన్, పద్మా..**






**కేసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీ వాసులు మధుసూదన్ వెంగళ మరియు పద్మ వెంగళ దంపతుల కుమారుడు సుచిర్ వెంగళ, ఎంవిఎస్ఆర్ కళాశాల నుండి ఆటోమొబైల్ ఇంజనీరింగ్లో బి.టెక్ ను విజయవంతంగా పూర్తి చేసి. అత్యుత్తమ ప్రతిభ కూ గాను 2025 సెప్టెంబర్ 9న వెంగళ సుచిర్ కు అకడమిక్ బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ డిగ్రీ లో గోల్డ్ మెడల్ సాధించాడు.మరియు మెరిట్ సర్టిఫికేట్ నీ ఎంవిఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వర్ రావు మరియు మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ఎ. వసంత్ కుమార్ సమక్షంలో డిఅర్డిఓ మాజీ చీఫ్ కంట్రోలర్ మరియు మిస్సైల్ ఆకాష్ ఆర్కిటెక్ట్ పద్మశ్రీ డాక్టర్ ప్రహ్లాద రామారావు ఈ బంగారు పతకాన్ని అందించారు.

# రాష్ట్ర బీజేపీ అద్యక్షులు రామచంద్రరావు, నూతన సెక్రెటరీ వేముల అశోక్ నీ మర్యాద పూర్వకంగా కలిసినా.

**- రంగుల శంకర్, జవహర్ నాగర్ బీజేపీ నాయకులు**





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్**
మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ని మరియు తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన జనరల్ సెక్రెటరీ వేముల అశోక్ నీ రామచంద్రరావు ఇంట్లో జవహర్ నాగర్ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి రాష్ట్ర నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పటిష్ట పర్చడానికి పనిచేయాలని, ప్రజలతో మమేకమైన, నిత్యం ప్రజలతో ఉండి ప్రభుత్వ ఏర్పాటు కు ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులు సూచనా చేశారు. రాష్ట్ర నాయకత్వం ఎల్లవేళల మీకూ అండగా ఉంటుంది అని బరోసా ఇచ్చారు అని నేత రంగుల శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా సెక్రెటరీ ముత్యం సుజాత. జె యం సి వైస్ ప్రెసిడెంట్ ఎల్ల గౌని మహేష్ గౌడ్. వెళ్ళింది జె ఎం సి మాజీ వైస్ ప్రెసిడెంట్ కోస్గిగి శివ కేశవ్ పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతికి నివాళు లార్పించినా.మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విఠల్ నాయక్




**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ తెలంగాణ భూపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ సి ఐ ఎల్ క్రాస్ రోడ్స్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులార్పించారు.ఈ సందర్బంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ– చాకలి ఐలమ్మ ధైర్యవంతురాలు,భూ పోరాట యోధురాలు, తొలి తెలంగాణ భూపోరాటానికి నాంది పలికి తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు వర్గాల గౌరవం కోసం తన జీవితం అర్పించారని ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలిని స్మరిస్తూ నివాళు లర్పించామన్నారు.ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, బాబురావ్, జి సత్యనారాయణ, సంతోష్ చారి, మూర్తుజా గార్లు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు.

# శంకర్ పల్లి మున్సిపాలిటీ లోని ఫతేపురంలో నెలకొన్న సమస్యలను వెంటనే తీర్చాలి

**- ఎమ్మెల్యే, కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు.**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు ఫతేపురంలో నెలకొన్న మూడు సమస్యలను తీర్చాలని ఆ వార్డు నాయకులు బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలేను కలుసుకొని వినతి పత్రం అందించారు. అలాగే శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ కు కూడా వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సమస్య ఎనిమిదో వార్డులో 35 సంవత్సరాల క్రితం నిర్మించిన నీటి ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. అది ఎప్పుడు కూలిపోతుందోనని వార్డు ప్రజలు అయోమయ స్థితిలో, భయాందోళనలో ఉన్నారని చెప్పారు. నీటి ట్యాంకు పక్కన నివాస స్థలాలు, ప్రభుత్వ పాఠశాల ఉందని తెలిపారు. ట్యాంకు లోపల పెచ్చులు ఊడిపోయాయని, ఇనుప చువ్వలు కూడా తృప్పుపట్టి మలినాలతో నిండిపోయి ఉందని చెప్పారు. ప్రజలు వాడుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెండవ సమస్య స్మశాన వాటిక. ఫతేపురంలో బీసీ, ఓసి వర్గాల వారు ఎవరైనా చనిపోతే వారి అంతిమ సంస్కారాలు చేయడానికి సరైన రోడ్డు మార్గం లేదని తెలిపారు. దహనం చేయడానికి కావలసిన సౌకర్యాలు లేవని చెప్పారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మూడవ సమస్య మూసి వాగుపై వంతెన నిర్మించాలని తెలిపారు. ఫతేపురంలోని వ్యవసాయ భూములు మొత్తం మూసీ నది పరివాహక ప్రాంతాల్లోనే ఉన్నాయని చెప్పారు. గత నాలుగైదు సంవత్సరాల క్రితం మూసి వాగుపై ఉన్న పాత వంతెన పూర్తిగా కూలిపోయిందని తెలిపారు. దీంతో రైతుల యొక్క పొలాలకు వెళ్లే దారి లేకుండా పోయిందన్నారు. మూసీ నదిపై కొట్టుకుపోయిన వంతెనను పునర్ నిర్మించాలని వారు ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ను కలిసి వినతి పత్రం ద్వారా కోరారు.

# శంకర్ పల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి.





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి పట్టణంలో బుధవారం వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని వివిధ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. శంకర్ పల్లి ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక వీర వనిత చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ తెగువ మహిళ లోకానికి ఆదర్శమని అన్నారు. నిజాం ప్రభుత్వ అంకుశ పాలనకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటం జరిపిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాకలి మల్లేష్, రామచందర్, అమృత, యాదయ్య, రమేష్, శ్రీనివాస్, మోహన్, అశోక్, బాలరాజు, మహేందర్, మహారాజ్ పేట రామచందర్, భాగయ్య, పండిత రావు, విటల్, కృష్ణారెడ్డి, సిపిఎం నాయకులు మల్లేశం, సిపిఐ మండల నాయకుడు సుధీర్, జి. కృష్ణ, ఎండి. యూసుఫ్, పి, రవి, మహా లింగాపురం ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యాకిట్ల పంపిణీ కార్యక్రమము




**- ఎన్.శంకర్మండల విద్యాధికరి**




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం.బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దాపూర్ లో ప్రిన్స్ పైప్స్ మరియు మహిత ఎన్జీవో సంస్థ వారు విద్యార్థులకు విద్యాకిట్లను పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల,విద్యా అవసరాలకు మద్దతు ఇవ్వడం మరియు విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని, మహిత సంస్థ వారు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషం కలిగించి ందని,విద్యార్థులు తమ విద్యా లక్ష్యాలను సాధించడానికి,వ్యక్తిగత పురోగతికి,విద్య కీలకం కానుంది,కాబట్టి విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించడం జరిగింద న్నారు, మహిత ఎన్జీవో సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ బాలచందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మేము అందించే విద్యాకిట్లు సద్వినియోగం చేసుకొని 10వ తరగతిలో మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో బహుమతి కూడా అందించడం జరుగుతుంది అని తెలిపారు సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశం మహిళలు చైతన్య పరచడానికి అనేక అవగాహన కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం కృష్ణయ్య, మహిత సంస్థ సభ్యులు సదానందంరెడ్డి, ప్రణీత,అనూష,రాజు సత్యప్రకాష్ ,టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# మల్లారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్టియూ నాయకులు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్టీయు అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో మల్లారెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లారెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని బీఆర్టియు నాయకులు మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్టియూ అధ్యక్షులు సంబు ప్రభాకర్, శీల ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ సిరాజుద్దీన్, సభ్యులు భీమ్ నాయుడు, స్మరన్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం లో బెంగాలి, జ్యువెలరీ ఐటమ్స్ షాప్ ప్రారంభం

**- పాల్గొన్నా మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, డీసీపీ రాజు, ముప్పు శ్రీనివాస్ రెడ్డి**




**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శిల్ప నగర్ లో నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మరియు డీసీపీ రాజు బెంగాలీ స్టోర్ మరియు జూలరీ ఐటమ్స్ షాప్ ప్రారంభించారు. నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు చిన్నా పరిశ్రమలతో ఆర్థికంగా ఎదగాలని, ఇలాంటి వ్యాపార సముదాయలతో ప్రజలకు మేలు జరుగుతుంది. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. డిసిపి రాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వశక్తి తో ఎదిగి సమాజం లో సెల్ఫ్ రెస్పెక్ట్ ఏర్పరుచుకోవాలి అని అన్నారు. నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మహిళాల ఆర్థిక ఎదుగుదలే కుటుంభం ఎదుగుదల బాగుంటుంది. మహిళలు స్వయంగా ఇలా చిన్నా చిన్న వ్యాపారలతో ఆర్థికంగా బలపడాలి అని ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్సు, అనంతరెడ్డి, బిజ్జా శ్రీనివాస్ గౌడ్, మరియ, చిన్న, నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ షాపింగ్ మాల్ ప్రారంబించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** వేగంగా అభివృద్ధి చెందుతున్న తూప్రాన్ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు షాపింగ్ మాల్ ల ఏర్పాటు తో వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. బుధవారం తూప్రాన్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ షాపింగ్ మాల్ ను నాయకులు మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం షాప్ ప్రారంభ ఆఫర్ 99 రూపాయలకు చీర ను ప్రారంభించారు. మైనంపల్లి వెళ్లిన అనంతరం ఆఫర్ చీరల కోసం మహిళలు ఒక్కసారిగా షాప్ కు పరుగులు పెట్టారు. భారీగా మహిళలు ఆఫర్ చీరల కొనుగోలుకు వచ్చారు. బట్టల కొనుగోలుకు వచ్చిన మహిళలను నియంత్రించడానికి షాప్ సిబ్బంది నానా తంటాలు పడ్డారు.

# నాగారం కమిషనర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రక్తాదానా శిబిరం





**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో వెంకటేశ్వర నాగర్ లో బస్తీ దవాఖాన లో నాగారం మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం నికి నాగారం మున్సిపాలిటీ ప్రజలు స్వతహాగా ముందుకొచ్చి రక్తాదానం చేయడం గొప్పా విషయం. ఒక మనిషి ప్రాణం పోయడం లో కీలకం రక్తాదానం అని కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినందుకు నాగారం మున్సిపాలిటీ ప్రజలు కమిషనర్ భాస్కర్ రెడ్డి నీ అభినందించారు

# జోగిపేట లో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం

**జోగిపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డిజిల్లా జోగిపేట పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆవరణ%శీ%లో బుధవారం రోజు పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సుమారు(60) లక్షల రూపాయల వ్యయంతో ఈ ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్, యూత్ అధ్యక్షులు డాకూరి శివశంకర్, ప్రధాన కార్యదర్శి తుపాకుల సునీల్ కుమార్ తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం (6)నెలల లోపల పూర్తి చేయడానికి అవసరమైన నిధులను దాతల ద్వారా విరాళాలు సేకరించి గుడి నిర్మాణం చేపడతాం అని వారు అన్నారు. ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ముదిరాజ్ కులస్తులు, పెద్దలు, ప్రతివారు తమకు తోచిన విధంగా ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ



సహకారాలను అందించాలని. ఈ సందర్భంగా వారు కోరారు. చేపట్టబోయే ఆలయ నిర్మాణానికి నీటి అవసర నిమిత్తం సంఘం ఆవరణలో బోర్ వేయడం వల్ల పుష్కలమైన నీళ్ళు రావడంతో అక్కడ ఉన్నవారు ఆనందోత్సవాలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో:- ఉలువల మణయ్య, సత్తయ్య, ఉలువల వెంకటేశం, నర్రా నాగేష్, ప్యాలాల శంకర్, అల్లే యాదగిరి, చిన్న,



డాకూరి రాజేష్, పెద్దన్న సంతోష్, బూతపల్లి సత్యం, గడ్డమీది శ్రీశైలం, ఏర్పుల శివయ్య, రమేష్, అల్లే కృష్ణ, మదారి నాగరాజ్, చింతకుంట సంతోష్, రాము, పవన్, అశోక్, రాములు మేస్త్రి, తదితరులు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే నా జీవన లక్ష్యం సిజిఆర్






**- ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం**
**- అంతర్వేది దేవాలయంలో ప్రత్యేక పూజలు**
**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రజలకు అండగా నిలిచి సేవలు అందించడమే తన జీవిత లక్ష్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిన్నారం మండలంలోని ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ వేదపండితులు ఘనంగా పూజలు జరిపి గోవర్ధన్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ప్రాంగణ భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతి కోసం కృషి చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై పనిచేయడం ద్వారానే నిజమైన నాయకత్వం సాధ్యమవుతుందని, ప్రజా నమ్మకం నిలబెట్టుకోవడమే తన పెద్ద కర్తవ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిన్నారం మండల ప్రముఖ నాయకులు, ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాట ఇచ్చారు. ఐదు లక్షలు అందించారు

**పటాన్చెరు సత్యసాయి సేవా సమితికి అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్**
**సత్య సాయి సేవా సమితి సేవలు అభినందనీయం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** శ్రీ సత్య సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని.. నవంబర్లో జరగనున్న సత్య సాయిబాబా గురుపూర్ణిమ ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని నియోజకవర్గము నుండి 3000 మంది భక్తులు తరలి వెళ్తున్నారని.. ఇందుకోసం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు



పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్చెరు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల సత్య సాయి బాబా మందిరంలో గురు పూర్ణిమ పురస్కరించుకొని వంద రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అట్టడగు వర్గాల అభివృద్ధికి సత్య సాయి బాబా చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందాయని తెలిపారు. పటాన్చెరులో సత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి సైతం గతంలో తాను సంపూర్ణ సహకారం అందించినట్టు గుర్తు చేశారు. సత్య సాయి బాబా సేవ సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోనూ గతంలో ప్రజలకు ప్రత్యేక నీటి ట్యాంకులు నిర్మించి మంచినీటిని అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో సత్య సాయిబాబా మందిరాలు నిర్మాణాలకు భూమిని సైతం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# రైతు రుణా మాఫీ రిలే నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపినా ఏనుగు సుదర్శన్ రెడ్డి

**- పాల్గొన్నా బీజేపీ కీసర,దమ్మాయిగూడ అధ్యక్షులు, నాగారం బీజేపీ నాయకులు పోతాం శెట్టి వెంకటేశ్వరరావు..**

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ .. గట్కేసర్ లో రైతు ఋణ మాఫీ రిలే నిరాహార దీక్షా కూ సంఘీభావం తెలిపినా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతాంగం ప్రభుత్వం చేతిలో మోసపోయిన విధానాన్ని ఎండగట్టారు. ఘట్కేసర్ రైతు సహకార సంఘం పరిధిలో 1200 మంది రైతులకు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒకటిన్నర సంవత్సరాల కాలం గడుస్తున్నప్పటికీ సరైన విధంగా ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపక పోవడం భావ్యం కాదు అని సుదర్శన్ రెడ్డి అన్నారు. రైతు సహకార సంఘం అధ్యక్షుడు మరియు డైరెక్టర్లు ఇప్పటికీ అనేక సార్లు మంత్రులను కలిసిము అంటూ, కాలయాపనా చేయడం తప్పించి రుణమాఫీ చేయించలేకపోయారు..నేను ఈ రుణమాఫీ అంశంపై ఇప్పటికే రైతులతో కలిసి ట్రాకర్ల యాత్ర ద్వారా కలెక్టర్ కి



సమస్య తీవ్రతను తెలుపడం జరిగింది. ఎమ్మెల్యేగా ఉన్న మల్లారెడ్డి కనుమరుగైపోయాడు... ఈ సమస్య పరిష్కారం కొరకు ఉద్యమ ఉధృతిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజక వర్గా కాంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు శంకరఅప్ప డైరక్టర్లూ, కీసర మండల బీజేపీ



అధ్యక్షుడు బాలరాజు యాదవ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నరేష్ పటేల్, నాగారం మున్సిపాలిటీ బీజేపీ సీనియర్ నాయకులు పోతాం శెట్టి వెంకటేశ్వరరావు మరియు సంఘలనాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడెం కార్మికులకు ఆపన్న హస్తం

**సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో గాయపడ్డ కార్మికుడికి అండగా ఎమ్మెల్యే జిఎంఆర్..**
**ప్రమాదంలో కుడి చేయి కోల్పోయిన కార్మికుడు అమర్ సింగ్..**
**యాజమాన్యంతో మాట్లాడి రూ.25 లక్షల పరిహారం అందచేత..**
**భవిష్యత్తులో అండగా ఉంటానని భరోసా...**
**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:
కార్మిక నేపథ్యం నుంచి వచ్చిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. పటాన్ చెరు పారిశ్రామికవాడలో ఎక్కడ ప్రమాదం జరిగిన కార్మికుల పక్షాన నిలబడుతూ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన పరిహారం అందిస్తూ కార్మిక పక్షపాతిగా నిలుస్తున్నారు.గతంలో అగర్వాల్ రబ్బర్ ఫ్యాక్టరీలో మరణించిన కార్మికుడికి 60 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ఇప్పించిన తరహాలోనేఇదే రీతిలో పటాన్ చెరు లోని సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ కార్మికుడికి ఆపన్న హస్తం అందించారు.గత శనివారం శ్రీ సాయిబాబా సెల్యులోస్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు అమర్ సింగ్ అనే కార్మికుడు (59) తీవ్రంగా గాయపడ్డాడు. మెషిన్ లో పడి కుడి చేయిని కోల్పోయాడు. దీంతో తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులతో పాటు కార్మికులు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆశ్రయించారు.దీంతో రంగంలోకి దిగిన ఎమ్మెల్యే గూడెం బాధిత కార్మికుడికి మెరుగైన చికిత్స అందించాలని ధ్రువ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం శ్రీ సాయి బాబా సెల్యులోజ్ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి వారిని ఒప్పించి రూ.25 లక్షల పరిహారాన్ని ఇప్పించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆర్థిక సహాయాన్ని అందించారు.భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కార్మికుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారాన్ని మర్చిపోలేమన్నారు. కార్మికుల పక్షాన నిలబడి సహాయం చేస్తున్న జిఎంఆర్ కు తామంతా రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజన్ సింగ్, ఆకుల శ్రీశైలం, పరిశ్రమ ప్రతినిధులు, బొందిలి సంక్షేమ సంఘం ప్రతినిధులు, పాల్గొన్నారు

# మరాఠా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్దాం :నీలం మధు ముదిరాజ్








**భావి తరాల కోసం కలిసి నడుద్దాం..**
**రాజ్యాధికారం వస్తేనే జాతి అభివృద్ధి..**
**స్థానిక ఎన్నికల్లో అన్ని పార్టీలు జనాభా ప్రకారం సీట్లు ఇవ్వాలి.**
**ముదిరాజుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..**
**మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ కృషి..**
**మన ఓట్లతో పాటు అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..**
**డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో జెఏసి : నీలం మధు ముదిరాజ్..**
**ఉమ్మడి కరీంనగర్ లో టిఎంపిఎస్ బహిరంగ సభ...**
**వేలాదిగా హాజరైన జనం..**
**భారీ ర్యాలీతో నీలంకు ఘన స్వాగతం..**

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:
అందరం కలిసి ముందుకు నడిస్తేనే భావితరాల అభివృద్ధి సాధ్యపడుతుందని మన జాతి యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయిలోకి రావాలంటే పార్టీలకతీతంగా ఏకమై అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితిఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు%ుఫీూా% పని చేస్తుందని అన్నారు, ఉద్యమాలకు పురిటిల్లైన కరీంనగర్ లో వారు బహిరంగ సభ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా ముదిరాజుల దీర్ఘ కాలిక డిమాండ్లైన బి సి డి నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియతో పాటు ముదిరాజ్ జాతి బిడ్డలను రాజకీయంగా చైతన్యం చేసే ప్రక్రియలో భాగంగా టిఎంపిఎస్ పనిచేయడం అభినందనీయమన్నారు. మన భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలంటే మనమంతా ఏకమవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ముదిరాజ్ జాతి మనగడం కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించాలని కోరారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే అన్ని సంఘాలు రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మేధావులు మిగిలిన సబ్బండ కులాల మద్దతు తీసుకుని అన్ని వర్గాలను కలుపుకొని రాజకీయంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరాఠా ఉద్యమ స్ఫూర్తితో సౌత్ ఇండియాలోని మత్స్యకారులంతా ఏకమై ఉద్యమిస్తే మన జనాభాకు తగ్గట్లు రిజర్వేషన్ సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని అన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మన జాతి బిడ్డలకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా ముందుండి అందించడానికి తను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో %ుఫీూా% రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, మత్స్య సహకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక నరసయ్య,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనంచుల మహేందర్, కొలిపాక శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పర వేణి రంజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాషబోయిన శేఖర్,కీసర సంపత్,జిల్లా మత్స్య సహకార సంఘాల చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ కుమారస్వామి, సిరిసిల్ల అధ్యక్షులు చుక్కల రాము, సిద్దిపేట అధ్యక్షులు చెందు శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి జోగిని రవి, ఉపాధ్యక్షులు అట్టెం రమేష్, అశోక్, బోయిన దేవరాజు, కార్యదర్శి రవి, ప్రవీణ్, నరసింహులు, పండుగ స్వామి, వేలాదిగా పాల్గొన్న మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు..

# వైద్యంలో రసాయన, జీవశాస్త్రాల పాత్రపై చర్చాగోష్ఠి

**- ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాన్స్ ప్రొఫెసర్ రెనే గ్రీ**
**- సెమినార్ ను ప్రారంభించిన ఐఐసీటీ పూర్వ డైరెక్టర్**





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:
'వైద్యానికి సంబంధించిన పదార్థాలు: రసాయన, జీవ శాస్త్రాల పాత్ర' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో బుధవారం చర్చాగోష్ఠిని నిర్వహించారు. ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలను ఒకచోట చేర్చి, వైద్య శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో, సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో రసాయన, జీవ శాస్త్రాల యొక్క పరివర్తన పాత్రను అన్వేషించడానికి వీలు కల్పించారు.ఫ్రాన్స్ లోని రెన్నెస్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, సీఎన్ఆర్ఎస్ రీసెర్చ్ డైరెక్టర్ ఎమిరిటస్ ప్రొఫెసర్ రెనే గ్రీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 'పరిశోధనలో ఆవిష్కరణ యొక్క కీలక పాత్ర' అనే అంశంపై ప్రారంభోపన్యాసం చేశారు. శాస్త్రీయ ఆవిష్కరణలో కాకతాళీయంగా కలిసొచ్చిన అదృష్టం (సెరెండిపిటీ), ఉత్సుకత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, శాస్త్రీయ పరిశోధనకు ఫ్రాన్స్ లోని పరిశోధనావకాశాలను వివరించారు. బయోమెడికల్ పరిశోధన, మానవ ఆరోగ్య సంరక్షణలో దాని సామర్థ్యాన్ని నొక్కిచెప్పే సీఎల్ కే కినేస్ ల నూతన, అత్యంత ఎంపిక చేసిన నిరోధకం అయిన డీబీ18 ఆవిష్కరణపై ప్రొఫెసర్ గ్రీ లోతైన అవగాహన కల్పించారు.ఐఐసీటీ మాజీ డైరెక్టర్, గీతం విశిష్ట ప్రొఫెసర్ డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ అతిథులను స్వాగతించగా, పై ల్యాబ్స్ కు చెందిన డాక్టర్ ప్రథమ మాట్లాడుతూ, పరిశోధకులతో చురుకుగా సంభాషించాలని, సైన్స్ ను కెరీర్ మార్గంగా ఎంపిక చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.'కొత్త ఆహార అభివృద్ధి, కాలుష్య కారకాల పర్యవేక్షణ' అనే అంశంపై సీసీఎంబీలోని బయాలజీ శాస్త్రవేత్త డాక్టర్ లాబన్యామోయ్ కోల్ ప్రసంగించారు. 'సుస్థిర సమాజం కోసం స్టీరియో కెమిస్ట్రీ, సింథటిక్ పద్ధతుల అభివృద్ధి ప్రభావం' అనే అంశంపై హైదరాబాదు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎ.కె.సాహూ ఉపన్యసించారు. గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ తన దృక్పథాలను ఆన్ లైన్లో పంచుకున్నారు. గీతంలో నెలకొల్పిన అత్యాధునిక %వీఖ=ు×% ప్రయోగశాలలను అతిథులంతా సందర్శించి, అక్కడ పరిశోధనలు చేస్తున్న అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లతో సంభాషించారు.స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, ఫుడ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ నిహారిక పరిశోధనా సౌకర్యాల ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు, సహ-నిర్వాహకులు ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల, డాక్టర్ పూర్ణచంద్రరావు, డాక్టర్ శివకుమార్ ఇందులో అతిథులుగా పాల్గొన్న, దీనిని సద్వినియోగం చేసుకున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రశంసా పత్రాల పంపిణీతో ముగిసిన ఈ సెమినార్ లో దాదాపు 150 మంది విద్యార్థులు, 20 మంది పరిశోధనా స్కాలర్లు పాల్గొని అత్యాధునిక శాస్త్రీయ పురోగతిపై లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.

# బంగారమ్మ ప్రజలను చల్లగా చూడమ్మా
## - మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : బంగారమ్మ అమ్మవారు ఎల్లపుడు ప్రజలకు రక్షణగా ఉంటుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం తూప్రాన్ పట్టణం లో ఓ ప్రవేటు కార్యక్రమం లో పాల్గొనుటకు వెళ్తూ కాళ్లకల్ లోని బంగారమ్మ అమ్మవారిని తాజా మాజీ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చిట్కూల మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి లతో కలిసి దర్శించుకున్నారు. వారికి పురోహితులు స్వాగతం పలికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.ఽ

# మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్చెరులో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:
గడిలపై గళమెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా



చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల అనంతరం పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై అతి త్వరలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు.

# ఘనంగా పంచకర్మ థెరఫిస్ట్ బైరీ వెంకటరమణ జన్మదిన వేడుకలు.

**- హాజరైన వైద్య సిబ్బంది ప్రజాప్రతినిధులు నాయకులు ,**



మెదక్ తూప్రాన్,వాస్తవ తెలంగాణ న్యూస్ సెప్టెంబర్ 10 మెదక్ జిల్ల తూప్రాన్ ఆయుర్వేదిక్ ఆసుపత్రి ప్రాంగణంలో పంచకర్మ థెరఫిస్ట్ బైరీ వెంకటరమణ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షల మధ్య కేక్ కట్ చేసి అందరూ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, ప్రముఖులు పాల్గొని వెంకటరమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఆయుర్వేద ఆసుపత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్ చంద్ర, డాక్టర్ రాణి శర్మ, డాక్టర్ భవాని ప్రసాద్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, పార్మసిస్ట్ సౌజన్య, కాంపౌండర్ వెంకటేశం గౌడ్, సీనియర్ అసిస్టెంట్ సురేష్, పంచకర్మ థెరఫిస్ట్ లు యాదయ్య, కవిత రెడ్డి, సుష్మా నాయక్ లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సామాజిక రంగం, సేవా రంగం నుండి సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, గడ్డం ప్రశాంత్ కుమార్,నాయకులు లయన్ బుడ్డ భాగ్యరాజు, లయన్ కుమ్మరి రమేష్, లయన్ లయన్ గరిగే నర్సింగ్ రావు, తాటి విశ్వం, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరై వెంకటరమణకు అభినందనలు తెలిపారు. వైద్యరంగంలో సమర్పణ భావంతో పనిచేస్తున్న వెంకటరమణకు రాబోయే రోజుల్లో మరింత ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం ఆర్ఎల్ నాగర్ పికప్ లాండ్రీ షాప్ ప్రారంభం

**- కుల వృత్తులు నైపుణ్యంగా మెరుగు పరుచుకోవాలి..చంద్రారెడ్డి మాజీ చైర్మన్.**




కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఆర్ ఎల్ నగర్ లో నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి డ్రై క్లీనింగ్ షాప్ ఓపెనింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు.నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ కుల వృత్తులు మోడ్రన్ స్థాయిలో ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామం అన్నారు. డ్రైక్లినింగ్ షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవం లో పాల్గొన్న నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డిఅట్లాడుతూ.. చేతి వృత్తలను కళా నైపుణ్యాతగా మార్చుకొని మారుతున్నా సమాజానికి అనుగుణంగా అభివృద్ధి చెందడం సంతోషమని అని అన్నారు. ఈ కార్యక్రమం లో నాగారం మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మది రెడ్డి వెంకట్ రెడ్డి,సుర్వీ శ్రీనివాస్ గౌడ్, పంగా హరిబాబు,పాల్గొన్నారు.

# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా




రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలో విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గ తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు.

# కాంగ్రెస్‌పై అసంతృప్తి సెగలు

## ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ మటాష్

## చాకలి ఐలమ్మకు వేముల నివాళి

**నిజామాబాద్,సెప్టెంబర్10:** సుప్రీం తీర్పుపై తాత్సారం చేయడం సరికాదని, ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా తేల్చాల్సి ఉంది. మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ పదిమిందిపై వేటు పడక తప్పదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్ఎస్ విజయం తప్పదని వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత ప్రకటిస్తే ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. అదే జరిగితే మళ్లీ బిఆర్ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేముల ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అప్పుడే నిరాశా నిస్పృహలు ఏర్పడ్డాయని మాజీమంత్రి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అవేవీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు. మాంసం ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉండేదన్నారు. పరిపాలన




సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలతో పాలన చేరువైందని, ప్రజల చెంతకే అభివృద్ధి, సంక్షేమం అందిందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్నిహంగులతో కలెక్టరేట్లతో పాటు ఆఫీసు సముదాయాలను నిర్మించామన్నారు. కొత్త జిల్లాలతోపాటు అవసరమైన చోట రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిన గొప్ప పాలనా దక్షకుడు కెసిఆర్ అని కొనియాడారు. వాటి ఫలాలు మన కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామం, పట్టణాలలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ఇవేవీ కనిపించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు తప్ప, నీటిని ఎత్తిపోసి వినియోగించుకునే ఆలోచనలు చేయడం లేదన్నారు. తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యమని అన్నారు. గత అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని, ఇప్పుడు ఈ పదినెలల్లో మరోమారు అదే రుజువయ్యిందని వేముల అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదని చెప్పారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు, నిధులు, నియామకాలు ఇక్కడి వారికి అందించడంలో సఫలీకృతు లయ్యారన్నారు. మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు గోదావరి జలాలను మళ్లించారన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. సంక్షేమ ఫలాలు అందించడం తో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువత ఆనందంగా ఉన్నదని చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి స్కీంలను అమలు చేసామని పేర్కొన్నారు. కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తయారు చేశారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు. కానీ కాంగ్రెస్ తిరోగమన విధానాలు మనకు శాపంగా మారాయని అన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

# పదునెక్కుతున్న హైడ్రా కోరలు

- ఆక్రమణదారుల్లో గుబులు



**హైదరాబాద్,సెప్టెంబర్10:** రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు అప్పగించారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేందుకు అభ్యంతరాలు లేవని స్పష్టం చేసింది.

# మరో బంగ్లాదేశ్‌గా నేపాల్



నేపాల్ మరో బంగ్లాదేశ్‌గా మారుతుందా సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఉద్యమం హింసాత్మకంగా మారడంతో ప్రభుత్వం దిగివచ్చి నిషేధాన్ని ఎత్తివేసినా పరిస్థితులు అదుపులోకి రాలేదు. ఈ నిరసనలు కేవలం సోషల్ మీడియాపై జెన్ జెడ్ యువత చేస్తున్న ఆందోళన మాత్రమే కాదని ప్రభుత్వవర్గాల్లోని అవినీతికి ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత కూడా కారణమని చెబుతున్నారు.తాజాగా మంగళవారం ఉదయం కూడా నేపాల్ రాజధాని ఖాట్మండులో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఖాట్మండులో అధ్యక్షుడు, ప్రధాన మంత్రి, ఇతర మంత్రులు, నాయకుల నివాసాలకు నిప్పుపెట్టారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని ప్రధాని కెపి శర్మ ఓలీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.నేతలంతా రాజీనామాలు చేయాల్సిందేనని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు అరడజను మంది మంత్రులు రాజీనామా చేశారు. ప్రధాని కెపి శర్మ ఓలీకి రాజకీయంగా వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో నైతిక బాధ్యత వహిస్తూ హెూం మంత్రి రమేశ్ లేఖక్ సోమవారం తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వ్యవసాయ మంత్రి రామ్‌నాథ్, నీటిసరఫరా మంత్రి ప్రదీప్ యాదవ్ కూడా రాజీనామా ప్రకటించారు. అయితే ఈ వరుస రాజీనామాలను యువత పట్టించుకోలేదు. కర్ఫ్యూ ఆంక్షలున్నా సరే ముందుకుసాగి రాజీనామా చేసిన వాళ్లతోపాటు ఇతర నేతల ఇళ్లకు నిప్పంటిస్తున్నారు. అధికారిక నివాసాలనుంచి మంత్రులను హెలికాప్టర్ ద్వారా మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రధాని నివాసంనుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని ప్రధాని ఓలి అడిగినట్టు, అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్టు తెలుస్తోంది. ఓలీ రాజీనామా చేస్తే మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతుందని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి.ఈ నేపథ్యం లోనే తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పిన ప్రకారం రాజీనామా చేసినట్టు అక్కడి మీడియా కథనాలు వస్తున్నాయి. నేపాల్‌లో 26 సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తూ యువత నేపాల్ జెన్ జెడ్ ఉద్యమాన్ని చేపట్టడం ప్రభుత్వాన్ని కుదిపేసింది. ఇంత తీవ్రంగా ఉద్యమం సాగడానికి 36 ఏళ్ల సుదన్ గురుంగ్ నాయకత్వమే ప్రధాన కారణం. 2015లో నేపాల్‌లో భారీ భూకంపం వచ్చిన తరువాత 'హమి నేపాల్' అనే సంస్థను సుదన్ గురంగ్ స్థాపించాడు. అప్పటి విపత్తులో సుదన్ తన బిడ్డను కూడా కోల్పోయారు. ఈ సంఘటనతో ఆయన తన జీవితాన్ని ఎన్‌జిఒ వైపు మలుచుకున్నారు. భూకంపం తరువాత సహాయ, పౌరసేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. గతంలో బిపి కొయిరాల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పారదర్శకత కోరుతూ ఘోప క్యాంప్ పేరిట సుదన్ ఆందోళనలు సాగించారు. ఇప్పుడు సామాజిక మాధ్యమాల నిషేధంతో ప్రారంభమైన ఉద్యమాన్ని సరైన దిశలో నడిపించే నాయకత్వం ఆయనదే. 19972012 మధ్య పుట్టిన యువత (జనరేషన్ జెడ్) మొబైల్ ఫోన్లు వినియోగంలో ఎలాంటి ఆంక్షలు కానీ, అడ్డంకులు కానీ ఎదుర్కోలేదు. చదువుల దగ్గరి నుంచి సంపాదనకైనా, సంభాషించుకోవడానికైనా సోషల్ మీడియాపైనే ఆధారపడడం పరిపాటి అయింది. నిజ జీవితంతో మమేకమైన సోషల్ మీడియాపై నిషేధం విధించేసరికి యువత ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. టిక్‌టాక్, వైబర్ మినహా అన్ని ప్రధాన సోషల్ మీడియా సైట్లనూ నిషేధించడంతో తట్టుకోలేకపోయారు. ఈ నెల 4న ప్రభుత్వం నిషేధం విధించడంతో దానికి వ్యతిరేకంగా టిక్‌టాక్‌లో చర్చ మొదలైంది. ఈ చర్చ కెపి శర్మ ఓలీ ప్రభుత్వ అవినీతివైపు మళ్లింది. ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, బంధుప్రీతి ఎక్కువైందని, నేతల కొడుకులు, కూతుళ్లు రాజ్యమేలుతున్నారంటూ ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఈ పరిణామాల ఫలితంగా యువత ఆందోళన బాటపట్టారు. నిషేధించాల్సింది అవినీతిని కానీ, సోషల్ మీడియాను కాదని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు సాగించారు.అవినీతిపై కదం తొక్కి యువత మంత్రులు, అధికార పార్టీకి చెందిన నేతలే లక్షంగా దాడులకు పాల్పడుతున్నారు.

# అతని దూకుడే కొంపముంచిందా


ఆసియా కప్‌కు టీమిండియాను సెలక్ట్ చేసిన తర్వాత దాంట్లో శ్రేయస్ అయ్యర్ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. చివరిసారిగా 2023 నవంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఆడిన అయ్యర్, ఆ తర్వాత తన అద్భుతమైన నాయకత్వ లక్షణాలతో, బ్యాటింగ్‌లో నిలకడైన ప్రదర్శనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. 30 ఏళ్ల శ్రేయాస్ అయ్యర్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మూడవ ఐపీఎల్ ట్రోఫీని అందించాడు. అంతేకాకుండా, 2024-25 దేశీయ సీజన్‌లో ముంబైని సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ విజేతగా నిలిపాడు. 2025లో జరిగిన ఐపీఎల్‌లో అయ్యర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. 17 మ్యాచ్‌లలో 175 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేశాడు. అతని అద్భుతమైన బ్యాటింగ్, వ్యూహాత్మక నాయకత్వం పంజాబ్ కింగ్స్‌ను 2014 తర్వాత రెండవసారి ఐపీఎల్ ఫైనల్‌కు చేర్చాయి. అయినా, ఆసియా కప్ జట్టులో అయ్యర్‌కు స్థానం దక్కలేదు. కనీసం రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో కూడా లేకపోవడం చాలామందిని ఆశ్చర్యపరిచింది.అయ్యర్ గురించి మణిందర్ సింగ్ వ్యాఖ్యలు"ఒక ఆటగాడు మైదానంలో దూకుడుగా ఉంటే అది చెడు ప్రవర్తనగా మారనంత వరకు సమస్య కాదు. అతను మిమ్మల్ని చూసిన ప్రతిసారీ పలకరించకపోవచ్చు, కానీ బహుశా అతను ఆటపై దృష్టి పెట్టడం, వివిధ పరిస్థితుల్లో ఎలా ఆడాలని ఆలోచించడంలో నిమగ్నమై ఉండవచ్చు. అది ఒక గొప్ప అథ్లెట్ లక్షణం" అని మణిందర్ అన్నారు. అయ్యర్ నాయకత్వంపై ప్రశంసలు కురిపించిన మణిందర్, 6-7 సంవత్సరాల క్రితమే తానూ అతడు భారత జట్టుకు తర్వాతి కెప్టెన్ కావాలని చెప్పానని గుర్తు చేసుకున్నారు. "ఇప్పుడు వారు అతన్ని సెలక్ట్ చేస్తారని నాకు నమ్మకం లేదు. భారత టీ20ఐ జట్టులో చోటు సంపాదించడానికి అతను ఇంకా ఏమి చేయాలి?.. నేను నమ్మకం కోల్పోయాను. కానీ అతను ఒక అద్భుతమైన ఆటగాడు, మంచి




క్రికెటింగ్ మైండ్ ఉంది. అతను మన వైట్‌బాల్ క్రికెట్‌కు కెప్టెన్‌గా ఉండాలి" అని అన్నారు. యశస్వి జైస్వాల్ ఎంపిక లేకపోవడంపై ఆశ్చర్యంభారత ఆసియా కప్ జట్టులో మరో ముఖ్యమైన లోపం యశస్వి జైస్వాల్ లేకపోవడం. టెస్టులు, టీ20ఐలలో ఓపెనర్‌గా అతను ఇప్పటికే తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. జైస్వాల్ ఇప్పటివరకు 22 టీ20ఐ ఇన్నింగ్స్‌లలో 36.15 సగటుతో 723 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో కూడా జైస్వాల్ సభ్యుడే.జైస్వాల్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారు"జైస్వాల్ జట్టులో లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగించింది. అతను ఒక గొప్ప ఆటగాడు. అతను ఆటలో ఎంత పరిణతి సాధించాడో, ఎంత కష్టపడ్డాడో నేను చూశాను. అతను టీ20, వన్డే, టెస్టు ఫార్మాట్‌లకు అద్భుతంగా అడ్జస్ట్ చేసుకుంటాడు. అలాంటి ఆటగాడి నుంచి ఆత్మవిశ్వాసాన్ని మనం ఎందుకు తీసేస్తున్నాం? ఇలా చేయడం ద్వారా ఒకరి కెరీర్‌ను నాశనం చేయవచ్చు. ఈ ఆటగాళ్లు మానసికంగా దృఢంగా ఉంటారు, కానీ ఇదే పరిస్థితిలో మరొకరు ఉంటే ఆత్మవిశ్వాసం కోల్పోవచ్చు" అని మణిందర్ అన్నారు.శుభ్‌మన్ గిల్ టెస్టు కెప్టెన్సీపై అభిప్రాయాలురోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత టెస్టు ఫార్మాట్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శుభ్‌మన్ గిల్ గురించి కూడా మణిందర్ సింగ్ మాట్లాడారు. గిల్ తన తొలి టెస్టు సిరీస్‌లో కెప్టెన్‌గా పది ఇన్నింగ్స్‌లలో 75.4 సగటుతో 754 పరుగులు చేసి, నాలుగు సెంచరీలు సాధించాడుఅయితే, ఐదు టెస్టుల సిరీస్‌లో రెండు జట్ల మధ్య తీవ్ర పోటీ జరగడంతో గిల్ నాయకత్వం పలుసార్లు పరీక్షకు గురైంది. "నిజాయితీగా చెప్పాలంటే, నేను కొద్దిగా నిరాశ చెందాను. అతని నుంచి నేను మరింత దూకుడు ఆశించాను. మొదటి టెస్టులో ఇంగ్లాండ్ 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు, అతను అంత యాక్టీవ్ గా లేడు. అతను పరిస్థితులను కంట్రోల్ చేయడానికి ప్రయత్నించడం లేదు. ఐదవ టెస్టులో అతను కొంచెం స్థిరపడినట్లు కనిపించాడు. అతనికి మంచి క్రికెటింగ్ మైండ్ ఉంది. భవిష్యత్తులో కెప్టెన్‌గా రాణించే కెపాసిటీ ఉంది. కానీ, అతను ఇతరుల చేత కంట్రోల్ కాకుండా, తనను తాను కంట్రోల్ లో ఉంచుకోవాలి" అని చెప్పుకొచ్చారు.

# పిల్లల చదువులపై జీఎస్టీ వాత

జీఎస్టీలో విప్లవాత్మకమైన సవరణలు తీసుకొచ్చి పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగించామని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు గొప్పలకు పోతున్నది. నిజానికి ప్రభుత్వ తాజా నిర్ణయాలతో సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. జీఎస్టీలో (వస్తు, సేవల పన్ను) విప్లవాత్మకమైన సవరణలు తీసుకొచ్చి పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగించామని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు గొప్పలకు పోతున్నది. నిజానికి ప్రభుత్వ తాజా నిర్ణయాలతో సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పిల్లల స్కూల్ ఫీజుల విషయానికే వస్తే, జీఎస్టీ తాజా సవరణలతో స్కూల్ ఫీజుల భారం, టెక్స్‌బుక్స్ రేట్లు అమాంతం పెరిగే ప్రమాదం ఉన్నదని ఆర్థిక విశ్లేషకులు చెప్తున్నారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం తీసుకొనే కోచింగ్, ఆన్‌లైన్ క్లాసులు, ట్యూషన్ ఫీజుల్లో కూడా ఏ మాత్రం ఊరట దక్కలేదని వివరిస్తున్నారు.వాత పెట్టారిలా..స్కూల్, కాలేజీల ఫీజులపై ఎలాంటి జీఎస్టీ భారం ఉండదని పైకి చెప్తున్న కేంద్రప్రభుత్వం.. పాఠశాల నిర్వహణ ఖర్చులపై మాత్రం ట్యాక్సుల మోత మోగించింది. సప్లిమెంటరీ ఎడ్యుకేషన్ కిందకు వచ్చే స్కూల్‌లో వినియోగించే ఐటీ సేవలు, క్లీనింగ్, సెక్యూరిటీ, మెయింటెనెన్స్, డెవలప్‌మెంట్ తదితరాలపై గతంలో 12 శాతంగా ఉన్న జీఎస్టీని ఇప్పుడు 18 శాతానికి పెంచింది. ప్రస్తుతం ట్యూషన్ ఫీజుతో పాటు సెక్యూరిటీ, స్కూల్ డెవలప్‌మెంట్, టెక్, ల్యాబ్ సర్వీసులు ఇలా అన్నింటినీ కలిపి స్కూల్ ఫీజుగా యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. తాజాగా సప్లిమెంటరీ ఎడ్యుకేషన్‌పై కేంద్రం జీఎస్టీని పెంచడంతో పిల్లల స్కూల్ ఫీజులు మరింతగా




పెరిగే ప్రమాదం ఉన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ యాజమాన్యాలు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ని క్రెడిట్ చేసుకోలేవు కాబట్టి, ఈ పెరిగిన ఖర్చులు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అదనపు భారాన్ని మిగల్చడం ఖాయమని విద్యావేత్తలు చెప్తున్నారుటెక్స్‌బుక్స్‌పై భారమిలా.నోట్‌బుక్స్‌పై జీఎస్టీని ఎత్తేసిన కేంద్రం.. టెక్స్‌బుక్స్, ప్రింటెడ్ స్టడీ మెటీరియల్‌పై మాత్రం 12 శాతంగా ఉన్న జీఎస్టీని 18 శాతానికి పెంచింది. దీంతో స్కూల్ పిల్లల టెక్స్‌బుక్స్, కోచింగ్‌కు ప్రిపేరయ్యే విద్యార్థుల స్టడీ మెటీరియల్ ధరలకు రెక్కలు రానున్నాయి. కేంద్రం తాజా నిర్ణయంతో టెక్స్‌బుక్స్, మెటీరియల్ ధరలు 10 శాతం నుంచి 15 శాతం మేర పెరిగే ప్రమాదం ఉన్నదని ది ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ (ఓపీఏ) జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ కమల్ మోహన్ చోప్రా అభిప్రాయపడ్డారు. ఇది దేశవ్యాప్తంగా 20 కోట్ల మంది విద్యార్థులపై, వారి కుటుంబ సభ్యులపై ఆర్థిక భారాన్ని మోపుతుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై కేంద్రం పునరాలోచించాలని డిమాండ్ చేశారు.కోచింగ్‌లు ప్రియమే!ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, ట్యూషన్లు, ఆన్‌లైన్ కోర్సులు-లెర్నింగ్ ప్లాట్‌ఫాంలపై జీఎస్టీని కేంద్రం 18 శాతంగానే కొనసాగించింది. దీంతో జేఈఈ, నీట్, సివిల్స్, సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో చేరాలనుకొనే వారికి, ఆన్‌లైన్ లెర్నింగ్, క్లాసులు వినే విద్యార్థులకు ఫీజుల విషయంలో ఊరట దక్కలేదనే చెప్పాలి. ఉదాహరణకు.. జేఈఈ లేదా నీట్ కోచింగ్ కోసం ఒక విద్యార్థి రూ. 50 వేలు ఫీజు కడితే, దానికి జీఎస్టీ రూపంలో రూ. 9 వేల వరకూ అదనంగా చెల్లించాల్సిందే. ఇది మధ్యతరగతి కుటుంబాలకు పెను భారమేనని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం తీసుకొన్న నిర్ణయాలపై పునరాలోచన చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మూడో రోజూ లాభాలే

భారత్‌తో ట్రేడ్ డీల్ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడం మదుపర్లలో విశ్వాసం నింపింది. అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించవచ్చనే అంచనాలు కూడా పాజిటివ్ సెంటిమెంట్‌ను పెంచాయి. ఈ నెల 12వ తేదీన విడుదల కాబోతున్న ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా అంచనాలకు అనుగుణంగానే ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇన్ని సానుకూలాంశాల నడుమ సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో కొనసాగుతున్నాయిమంగళవారం ముగింపు (81, 101)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఒక దశలో దాదాపు 540 పాయింట్లు లాభపడి 81,600 వేల మార్క్‌ను కూడా క్రాస్ చేసింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 515 పాయింట్ల లాభంతో 81, 616 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 161 పాయింట్ల లాభంతో 25, 029 వద్ద




కొనసాగుతోంది సెన్సెక్స్‌లో ఒరాకిల్ ఫిన్‌సర్వ్, సయింట్, పెర్సిస్టెంట్, ఎంఫసిస్, టాటా ఎలక్సీ షేర్లు లాభాల్లో ఉన్నాయి . సుప్రీమ్ ఇండస్ట్రీస్, టీవీఎస్ మోటార్స్, హెూరీ మోటోకార్ప్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 553 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 454 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.14గా ఉంది.

# పృథ్వీ షాకు కోర్టు షాక్

క్రికెటర్ పృథ్వీ షా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సప్నా గిల్ మధ్య వివాదం ఇంకా కొనసాగుతోంది. తాజాగా, ఈ కేసులో పృథ్వీ షాకు ముంబై సెషన్స్ కోర్టు రూ.100 జరిమానా విధించింది. సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై పృథ్వీ షా తన సమాధానం సమర్పించడంలో విఫలం కావడమే దీనికి కారణం. పోలీసుల నివేదిక ప్రకారం.. ముంబైలోని అంధేరి పబ్‌లో 2023 ఫిబ్రవరి 15న జరిగిన గొడవకు సంబంధించిన కేసు ఇది. ఈ కేసులో పృథ్వీ షాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని కోర్టు గతంలో అనేక సార్లు పృథ్వీ షాకు సూచించింది. చివరి విచారణలో కూడా కోర్టు హెచ్చరించినప్పటికీ, పృథ్వీ షా మంగళవారం నాటి విచారణకు తన సమాధానాన్ని సమర్పించలేదు. దీంతో మరోసారి రూ.100 జరిమానాతో అవకాశం ఇస్తున్నాము అని న్యాయమూర్తి తెలిపారు. ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేశారు.సప్నా గిల్ ఆరోపణలుపోలీసుల నివేదిక ప్రకారం.. 2023 ఫిబ్రవరి 15న రాత్రి 1 గంట సమయంలో అంధేరి పబ్‌లో సప్నా గిల్ స్నేహితుడు శోబిత్ ఠాకూర్ పృథ్వీ షాతో సెల్ఫీలు అడిగాడు. పృథ్వీ షా నిరాకరించడంతో గొడవ మొదలైంది. పృథ్వీ షా తన స్నేహితుడు ఆశిష్ సురేంద్ర యాదవ్‌తో కలిసి వెళ్తుండగా,



ఠాకూర్‌పై బేస్‌బాల్ బ్యాట్‌తో దాడి జరిగింది. పృథ్వీ షా మాత్రం తప్పించుకున్నాడు. ఆ తర్వాత శోబిత్ ఠాకూర్, సప్నా గిల్‌తో సహా ఆరుగురు వ్యక్తులు యాదవ్ వెంటపడి రూ. 50,000 డిమాండ్ చేశారని పోలీసులు తెలిపారు. ఈ ఘటన తర్వాత పోలీసులు సప్నా గిల్ తో పాటు ఆరుగురిపై కేసు నమోదు చేసి, ఫిబ్రవరి 17న ఆమెను అదుపులోకి తీసుకున్నారు. సప్నా గిల్ మూడు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు.అయితే, ఈ సంఘటనపై సప్నా గిల్ వెర్షన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. ఆమె ఆరోపణల ప్రకారం.. షా, యాదవ్ తమ వీఐపీ టేబుల్‌లో కూర్చోమని ఆమెను, ఠాకూర్‌ను ఆహ్వానించారు. ఠాకూర్ సెల్ఫీలు అడిగినప్పుడు, షా, యాదవ్ అతనిపై దాడి చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.పోలీసులు సప్నా ఈ గొడవలో తాను జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు, పృథ్వీ షా తనను వేధించాడని, లైంగికంగా దాడి చేశాడని సప్నా గిల్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై సప్నా గిల్ పృథ్వీ షాపై కౌంటర్ ఫిర్యాదు కూడా దాఖలు చేశారు.

# జీఎస్టీ మార్పులు మన సొంత నిర్ణయాలు

మన దేశంలో జీఎస్టీ సంస్కరణలగురించి గత కొన్ని రోజులుగా రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సంస్కరణల గురించి కీలక విషయాలను వెల్లడించారు. ఈ సంస్కరణలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల వచ్చినవి కావని, గత 18 నెలలుగా మనం సొంతంగా ప్లాన్ చేసినవని స్పష్టం చేశారు.ఈ సంస్కరణలు మన దేశ అవసరాల కోసం, మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి రూపొందించినవని ఆమె అన్నారు. ఈ సంస్కరణలు గత ఒకటిన్నర సంవత్సరాలుగా సిద్ధం చేసినట్లు చెప్పారు. అంటే, ఈ సంస్కరణలు హఠాత్తుగా, ఏదో అమెరికా సుంకాల ప్రభావంతో వచ్చినవి కాదన్నారు. ఇవి మన సొంత ఆలోచనలు, మన ప్రణాళికల ఫలితమన్నారు.మార్కెట్‌పై ఆధారపడినమరోవైపు అమెరికా 50% సుంకాలు విధించినప్పటికీ, దాని ప్రభావం మన ఎగుమతుల్లో అమెరికా మార్కెట్‌పై ఆధారపడిన వాళ్లకే ఎక్కువగా ఉందన్నారు. మేము ఈ సుంకాల వల్ల ప్రభావితమైన పరిశ్రమల నష్టాలను అంచనా వేస్తున్నామని, వాళ్ల నుంచి వస్తున్న సమాచారం ఆధారంగా సపోర్ట్ స్కీమ్‌ల గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుందన్నారు.దీంతోపాటు అమెరికాతో దౌత్య పరమైన




చర్చలు కూడా జరుగుతున్నాయని, ట్రేడ్ నెగోషియేషన్స్ ఇంకా కొనసాగుతున్నాయన్నారు. అదే సమయంలో ఈ సుంకాల వల్ల విదేశీ పెట్టుబడులపై ప్రభావం పడొచ్చు కాబట్టి, దాన్ని కూడా గమనిస్తున్నామని వెల్లడించారు.సమాచారం తీసుకుని ఈ సంస్కరణలు కేవలం ఆర్థిక అంశాలతోనే కాదు, రాజకీయ వాతావరణంతో కూడా ముడిపడి ఉన్నాయి. ఎన్నికల తర్వాత బీజేపీ తమ ఎన్డీఏ కూటమిని బలోపేతం చేసే ప్రయత్నంలో ఉంది. ఈ నేపథ్యంలో జీఎస్టీ సంస్కరణలు మరింత కీలకంగా మారాయి. పరిశ్రమల నుంచి సమాచారం తీసుకుని, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని నిర్మలా స్పష్టం చేశారు.తాత్కాలికం కాదుమార్కెట్‌ల విషయానికొస్తే, గ్లోబల్ అనిశ్చితుల వల్ల ఇన్వెస్టర్లలో కొంత ఆందోళన ఉందని ఆమె అంగీకరించారు. కానీ సంస్కరణలను మార్కెట్‌ల తక్షణ స్పందనతో జడ్జ్ చేయకూడదని ఆమె పేర్కొన్నారు. ఈ సంస్కరణలు దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, కానీ తాత్కాలిక మార్కెట్ హెచ్చుతగ్గుల కోసం కాదన్నారు. మీరు ఈ సంస్కరణల గురించి ఏమనుకుంటున్నారో కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# ఆల్‌రౌండర్లే బలంగా

దుబాయ్: టీ20 వరల్డ్‌కప్ చాంపియన్ టీమిండియా.. ఇప్పుడు ఆసియా కప్‌పై కన్నేసింది. బుధవారం యూఏఈ జట్టుతో జరిగే తమ తొలి మ్యాచ్ ద్వారా టైటిల్ వేటను ఆరంభించబోతోంది. ఇప్పటికే 8సార్లు విజేతగా నిలిచిన భారత్ ఈసారి కూడా ఫేవరెట్‌గానే పోటీపడుతోంది. అలాగే ఆదివారం పాకిస్థాన్‌తో జరుగబోయే సమరానికి యూఏఈతో మ్యాచ్‌ను రిహార్సల్‌గా భావిస్తోంది. అయితే, భారత తుది జట్టు కూర్పు ఎలా ఉండబోతు ఒదనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది. నుంచి జట్టులో ఆల్‌రౌండర్ల ప్రాధాన్యత ర్లను బరిలోకి దించేందుకు అతను ఇష్టపడుతున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీసలోనూ ఇదే సూత్రాన్ని అనుసరించి సుందర్‌కు గంభీర్ భావిస్తుంటాడు. ఇప్పుడు ఆల్‌రౌండర్ విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లకు జతగా శివమ్ దూబేను కూడా ఆడించే ఆలోచనలో ఉన్నాడు. దూబే స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొని వేగంగా పరుగులు సాధించగలడు. అప్పుడు కుల్దీప్ యాదవ్ బెంచ్‌కే పరిమితం కాక తప్పదు. స్పిన్‌లో వరుణ్ చక్రవర్తి, అక్షర్‌కు తోడు అభిషేక్‌తో ఓవర్లు వేయించే అవకాశం ఉంది. ఇక కీపర్‌గా సంజూ శాంసన్‌ను




పక్కనబెట్టి జితేశ్ శర్మను ఆడించడం ఖాయమే. నెట్ సెషన్స్‌లోనూ జితేశ్ ఎక్కువగా ప్రాక్టీస్ చేరడంతో ఓపెనర్‌గా శాంసన్ స్థానం గల్లంతైంది. అతడిని మూడో నెంబర్‌లో ఆడించాలని అర్ష్‌దీప్ ప్రధాన పేసర్లుగా ఉంటారు.యూఏఈ పోటీ ఇచ్చేనా..? యూఏఈ జట్టుకిది భారీ మ్యాచ్‌గానే చెప్పవచ్చు. స్టార్ బౌలర్ బుమ్రాను ఎదుర్కోవడమే కాకుండా.. గిల్, సూర్యలాంటి బ్యాటర్లకు బౌలింగ్ చేయడం అసోసియేట్ సభ్యదేశానికి అరుదుగా లభించే అవకాశం. కెప్టెన్ మహ్మద్ వసీమ్, రాహుల్ చోప్రా, సిమ్రన్‌జీత్ సింగ్‌లపై జట్టు ఎక్కువగా ఆధారపడింది. ఏదేమైనా భారత్‌కు గట్టి పోటీనిచ్చేందుకు ప్రయత్నిస్తామని కోచ్ లాల్‌చంద్ రాజ్‌పుత్ అన్నాడు.తుది జట్లు (అంచనా)భారత్: గిల్, అభిషేక్, తిలక్, సూర్యకుమార్ (కెప్టెన్), జితేశ్, హార్దిక్, శివమ్ దూబే, అక్షర్, బుమ్రా, అర్ష్‌దీప్, వరుణ్.యూఏఈ: వసీమ్ (కెప్టెన్), షరాఫు, రాహుల్, ఆసిఫ్, ఫరూఖ్, హర్షిత్, సిమ్రన్‌జీత్, జవదుల్లా, హైదర్, సిద్దిఖీ, రోహిద్.పిచ్‌గత మార్చిలో భారత్ ఇక్కడ చాంపియన్స్ ట్రోఫీ ఆడిన సమయంలో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. కానీ ప్రస్తుతం దుబాయ్ ట్రాక్ పచ్చికతో కనిపిస్తోంది. దీంతో పేసర్లకు అనుకూలించే అవకాశం ఉంది.

# పండుగ ముందు మహిళలకు షాక్

రోజు రోజుకు బంగారం ధరలు పెరుగుతూ, సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే గోల్డ్ రేట్స్ లక్ష మార్క్ దాటిన విషయం తెలిసిందే. అయినా రోజు రోజుకు ధరలు పెరుగుతూ మధ్యతరగతి వారికి భారంగా మారుతున్నాయి. నేడు సెప్టెంబర్ 10 బుధ వారం రోజున బంగారం ధరలు భారీగా పెరిగాయి. కాగా, తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.నేడు సెప్టెంబర్ 10 బుధ వారం రోజున 10



గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,10,509 గా ఉంది. అదే విధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,300 గా ఉంది.నేడు గ్రాముల ధర రూ.1,01,300వద్ద ఉందిహైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,509 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,01,300 వద్ద ఉంది. బంగారం ధర రూ.1,10,509 ఉండగా, 22 10 గ్రాముల ధర రూ.1,01,300వద్ద ఉంది

# హీటెక్కిన బిగ్ బాస్ హౌజ్


బిగ్‌బాస్ సీజన్ తాజా ఎపిసోడ్‌లో మొదటి వారం నామినేషన్లు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. కామనర్లు, సెలబ్రిటీలు ఇద్దరూ వ్యూహాత్మకంగా నామినేట్ చేస్తూ గేమ్‌ను హీటెక్కించారు. ముఖ్యంగా సంజనకి ఎక్కువమంది నామినేషన్ వేయడం గమనార్హం. మానిటర్ సూచనలు పట్టించుకోకుండా ఆమె ప్రవర్తించిన తీరు, ఇతర హౌస్‌మేట్లకు ఆగ్రహం తెప్పించినట్లు కనిపించింది. తాజాగా విడుదలైన ప్రోమో ప్రారంభంలో సుత్తి గేమ్‌లో భరణి–ఇమ్మానుయేల్ పోటీపడ్డారు. చివరికి భరణి గెలిచి, తన నామినేషన్ పవర్‌ను ఉపయోగించి సంజనను నామినేట్ చేశాడు. ఆ తర్వాత సుత్తిని శ్రీజకి అందజేశాడు.శ్రీజ ముందుగా సంజనపై నిప్పులు చెరిగింది. “షాంపూ బాటిల్ బాత్రూంలో పెట్టడం వల్లే ఇబ్బంది అయ్యింది. మా మాట వినకుండా మీరు మీ స్టాండ్ మీదే ఉంటానన్నారుగా.. అది అసలు స్టాండ్‌యే కాదు” అని సంజనపై ఫైర్ అయింది. దీంతో పాటు తనూజను కూడా నామినేట్ చేస్తూ, ఆమె గత కొన్ని రోజులుగా తాను వేసే కామెంట్లపై అసంతృప్తి వ్యక్తం చేసింది.ఈ క్రమంలో తనూజ తనపై వస్తున్న ఆరోపణలపై అభ్యంతరం వ్యక్తం చేసింది. “మేమూ మనుషులమే.. ఒక్కసారి మీరు చెబితే సరిపోతుంది.. ప్రతి ఒక్కరు వచ్చి అదే మాటలు



చెబితే ఎలా?” అంటూ ఘాటుగా స్పందించింది.శ్రీజ వంట గురించి చేసిన వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఇదే సమయంలో పవన్ .. “నువ్వు మనుషుల్లా చూడట్లేదు” అనడంతో తనూజ కాస్త నొచ్చుకున్నట్టు ప్రోమోలో స్పష్టమైంది. ఈ ఉద్రిక్త వాతావరణంలో హరీష్ మాట్లాడుతూ.. “నీ దయా దాక్షిణ్యాల మీద మేము బతుకుతున్నామా?” అంటూ తనూజపై ఫైర్ అయ్యాడు. దీనికి కౌంటర్‌గా తనూజ.. “నా బాడీ లాంగ్వేజ్ గురించి మాట్లాడే హక్కు మీకు లేదు” అంటూ గట్టిగానే స్పందించింది. అయితే అదే సమయంలో భరణి మాస్క్‌మ్యాన్ వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేశాడు, అయితే ఇమ్మానుయేల్ అతన్ని అడ్డుకున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత, సుమన్ శెట్టితో మాట్లాడుతూ తనూజ భావోద్వేగానికి లోనయ్యింది. నామినేషన్ వలన కాదు%'%' కానీ ఒక ఆడ పిల్ల బిహేవియర్ గురించి ఇలా మాట్లాడడం బాధిస్తోంది. బయట ప్రపంచంలో ఇది ఎలా ప్రభావం చూపుతుంది అంటూ తనూజ కన్నీళ్లు పెట్టుకుంది. ప్రస్తుతం ఈ ప్రోమో వైరల్‌గా మారింది.

# ఆసక్తి రేపుతున్న భద్రకాళి ట్రైలర్

తెలుగు ప్రేక్షకులను బిచ్చగాడు సినిమాతో అలరించిన విజయ్ ఆంటోని చివరిగా మార్గన్ చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో ‘భద్రకాళి’ వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న రిలీజ్ కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు.తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో విడుదల చేస్తున్నారు.. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి.తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. రాజకీయ నేపథ్యంలో దర్శకుడు అర్జున్ తెరకెక్కిస్తుండగా, తరతరాల



పౌరుషం..తెగింపునకి వెనకాడదు అంటూ ఎన్నికలు, డబ్బు చుట్టూ పలు సంభాషణలు ఆసక్తిరేపుతున్నాయి. ప్రస్తుతం ఈ ట్రైలర్ ఆసక్తి రేపుతుంది.ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు. తాజాగా విడుదలైన ట్రైలర్‌పై మీరు ఓ లుక్కేయండి.

# ఈసారి హిట్ పక్కా అంటున్న బెల్లంకొండ శ్రీనివాస్



అల్లుడు శ్రీనుతో అదిరిపోయే ఎంట్రీ ఇచ్చారు బెల్లంకొండ శ్రీనివాస్.. ఈ సినిమా కాస్ట్ ఫెయిల్యూర్‌గా నిలిచినా డెబ్యూ హీరోకు పర్ఫెక్ట్ ఎంట్రీగా నిలిచింది.దీని తర్వాత స్పీడున్నోడు పోయినా.. జయ జానకీ నాయకాతో మాస్‌కు బాగా చేరువయ్యారు బెల్లంకొండ. మాస్ సినిమాలు చేస్తూనే సీత, రాక్షసుడు లాంటి డిఫెరెంట్ సినిమాలు ట్రై చేసారు ఈ కుర్ర హీరో.దీని తర్వాత స్పీడున్నోడు పోయినా.. జయ జానకీ నాయకాతో మాస్‌కు బాగా చేరువయ్యారు బెల్లంకొండ. మాస్ సినిమాలు చేస్తూనే సీత, రాక్షసుడు లాంటి డిఫెరెంట్ సినిమాలు ట్రై చేసారు ఈ కుర్ర హీరో.తెలుగుతో పాటు హిందీలోనూ బెల్లంకొండకు మంచి గుర్తింపు ఉంది.. ముఖ్యంగా యూ ట్యూబలో ఈ హీరో సినిమాలకు అదిరిపోయే క్రేజ్ ఉంది. జయ జానకీ నాయకాకు యూ ట్యూబ్‌లో 953 మిలియన్ వ్యూస్ వచ్చాయి.. ఇక సీత హిందీ వర్షన్‌కు 700 మిలియన్, కవచం సినిమాకు 400 మిలియన్ల వ్యూస్ ఉన్నాయి. తెలుగుతో పాటు హిందీలోనూ బెల్లంకొండకు మంచి గుర్తింపు ఉంది.. ముఖ్యంగా యూ ట్యూబలో ఈ హీరో సినిమాలకు అదిరిపోయే క్రేజ్ ఉంది. జయ జానకీ నాయకాకు యూ ట్యూబ్‌లో 953 మిలియన్ వ్యూస్ వచ్చాయి.. ఇక సీత హిందీ వర్షన్‌కు 700 మిలియన్, కవచం సినిమాకు 400 మిలియన్ల వ్యూస్ ఉన్నాయి.ఛత్రపతితో నేరుగా నార్త్ ఆడియన్స్‌ను పలకరించారు బెల్లంకొండ.గుర్తింపు ఉన్నా.. కొన్నేళ్లుగా కోరుకున్న హిట్ రావట్లేదు బెల్లంకొండకు. మొన్నొచ్చిన భైరవం సైతం అంచనాలు అందుకోలేదు. ప్రస్తుతం కిష్కింధపురితో వస్తున్నారు ఈ హీరో. ఛత్రపతితో నేరుగా నార్త్ ఆడియన్స్‌ను పలకరించారు బెల్లంకొండ.గుర్తింపు ఉన్నా.. కొన్నేళ్లుగా కోరుకున్న హిట్ రావట్లేదు బెల్లంకొండకు. మొన్నొచ్చిన భైరవం సైతం అంచనాలు అందుకోలేదు. ప్రస్తుతం కిష్కింధపురితో వస్తున్నారు ఈ హీరో.సెప్టెంబర్ 12న విడుదల కానున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్రైలర్, పాటలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. చూడాలిక.. ఈ సినిమాతో బెల్లంకొండ హిట్ కొడతారా లేదా అనేది. సెప్టెంబర్ 12న విడుదల కానున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్రైలర్, పాటలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. చూడాలిక.. ఈ సినిమాతో బెల్లంకొండ హిట్ కొడతారా లేదా అనేది.

# కొద్దిగా బ్రేక్ కావలి మనసులో మాట బయటపెట్టారు రష్మిక

ఎంత స్టార్ హీరోయిన్ అయినా ఎవరి ఇబ్బందులు వారికి ఉంటాయి. ముఖ్యంగా ఓ మాత్రం బ్రేక్ లేకుండా షూటింగ్ షెడ్యూల్స్, ఆ షెడ్యూల్స్ కోసం చేసే ట్రావెల్స్ నటీ నటులను తెగ ఇబ్బంది పెట్టేస్తాయి. తాజాగా ఈ విషయం గురించి తన మనసులో మాట బయటపెట్టారు రష్మిక మందన్న.. ఇంతకీ ఆమె ఏమన్నారురు?రీసెంట్‌గా ఓ ఫ్లైట్ జర్నీ కోసం ఉదయం 3.50కే ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లిన రష్మిక మందన్న ఆ జర్నీ గురించి ఇంట్రస్టింగ్ పోస్ట్ పెట్టారు. ఈ ప్రయాణం కోసం రెండు గంటల ముందే ఎయిర్ పోర్ట్‌కు వెళ్లాల్సి రావటంతో ఆ కష్టాన్ని కాస్త ఫన్నీగా అభిమానులతో షేర్ చేసుకున్నారు. రీసెంట్‌గా ఓ ఫ్లైట్ జర్నీ కోసం ఉదయం 3.50కే ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లిన రష్మిక మందన్న ఆ జర్నీ గురించి ఇంట్రస్టింగ్ పోస్ట్ పెట్టారు. ఈ ప్రయాణం కోసం రెండు గంటల ముందే ఎయిర్ పోర్ట్‌కు వెళ్లాల్సి రావటంతో ఆ కష్టాన్ని కాస్త ఫన్నీగా అభిమానులతో షేర్ చేసుకున్నారు.“ఇది రాత్రా..? పగలా..? అర్థం కావడం లేదు” అంటూ కామెంట్ చేశారు నేషనల్ క్రష్.తన పోస్ట్‌లో రష్మిక మరో ఇంట్రస్టింగ్ థాట్ షేర్ చేసుకున్నారు. బిజీగా ఉంటే టైమ్ దొరకదు, టైమ్ దొరికితే బిజీగా లేనట్టే అంటూ లైఫ్ లెసన్‌ను పంచుకున్నారు. “ఇది రాత్రా..? పగలా..? అర్థం కావడం లేదు” అంటూ కామెంట్ చేశారు నేషనల్ క్రష్.తన పోస్ట్‌లో రష్మిక మరో ఇంట్రస్టింగ్ థాట్ షేర్ చేసుకున్నారు. బిజీగా ఉంటే టైమ్ దొరకదు, టైమ్ దొరికితే బిజీగా లేనట్టే అంటూ లైఫ్ లెసన్‌ను పంచుకున్నారు.రష్మిక చేసిన ఈ చిన్న కామెంట్‌లోనే స్టార్ లైఫ్ రిథమ్‌కి సంబంధించిన నిజం దాగి ఉందంటున్నారు క్రిటిక్స్. ఈ కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ



సర్కిల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.రష్మిక చేసిన ఈ చిన్న కామెంట్‌లోనే స్టార్ లైఫ్ రిథమ్‌కి సంబంధించిన నిజం దాగి ఉందంటున్నారు క్రిటిక్స్. ఈ కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.ప్రజెంట్ తెలుగు హిందీ భాషల్లో కలిపి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు రష్మిక మందన్న తెలుగులో గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటిస్తున్న ఈ బ్యూటీ, పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న థామ, మైసా సినిమాల్లో డిఫరెంట్స్‌లో కనిపించబోతున్నారు. ప్రజెంట్ తెలుగు హిందీ భాషల్లో కలిపి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు రష్మిక మందన్న తెలుగులో గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటిస్తున్న ఈ బ్యూటీ, పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న థామ, మైసా సినిమాల్లో డిఫరెంట్స్‌లో కనిపించబోతున్నారు.

# కాంతార చాప్టర్ 1 పంపిణీ హక్కులను కొన్న స్టార్ హీరో


ప్రస్తుతం టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ కాంతార చాప్టర్ 1. కన్నడ హీరో రిషబ్ శెట్టి నటించి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హొంబలే ఫిల్మ్స్ నిర్మిస్తుంది. మరికొన్ని రోజుల్లో ఈ మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేయనున్నారు. హొంబాలే ఫిల్మ్స్ ఈ సినిమా పంపిణీ, ఇతర వ్యాపారాలను స్టార్ట్ చేయనుంది. ఒక పాన్ ఇండియా స్టార్ నటుడు ఈ సినిమా పంపిణీ హక్కులను కొనుగోలు చేశాడు. మలయాళీ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ‘కాంతార చాప్టర్ 1’ సినిమా కేరళ పంపిణీ హక్కులను కొనుగోలు చేశారు. హొంబాలే, పృథ్వీరాజ్ సుకుమారన్ మధ్య చాలా దగ్గరి సంబంధం ఉంది,ఇవి కూడా చదవండి: ఇది సక్సెస్ అంటే.. రూ.4 కోట్లు పెడితే.. రూ.121 కోట్ల కలెక్షన్స్.. థియేటర్లను శాసించిన సినిమా..’గతంలో హొంబాలే నిర్మించిన ‘కేజీఎఫ్’,



‘కేజీఎఫ్ 2’, ‘కాంతారా’ సినిమాల కేరళ రాష్ట్ర పంపిణీ హక్కులను పృథ్వీరాజ్ సుకుమారన్ కొనుగోలు చేశారు. ఇప్పుడు ‘కాంతారా చాప్టర్ 1’ సినిమా పంపిణీ హక్కులను కూడా పృథ్వీరాజ్ కొనుగోలు చేశారు. ‘కాంతార చాప్టర్ 1’ భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ఒకేసారి విడుదల కానుంది. ‘కాంతార చాప్టర్ 1’ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అనేక ఇతర ప్రదేశాలలో భారీ స్థాయిలో విడుదల కానుంది. హొంబాలే ఫిల్మ్స్ విదేశీ పంపిణీ హక్కులను భారీ మొత్తానికి అమ్మినట్లు సమాచారం.‘కాంతార: చాప్టర్ 1’ గతంలో విడుదలైన ‘కాంతార’ చిత్రానికి ప్రీక్వెల్. బడ్జెట్ ‘కాంతార’ కంటే ఐదు నుండి ఆరు రెట్లు ఎక్కువ. ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తోంది. కొంతమంది హాలీవుడ్ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పనిచేశారు. ఈ చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుంది.

# అనిరుధ్‌ని ఓ రేంజ్‌లో ఆడుకుంటున్న విజయ్ ఫ్యాన్స్

కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ ఈ మధ్య విజయ్ అభిమానుల కోపానికి గురవుతున్నారు. కారణం లియో సినిమా ఒరిజినల్ సౌండ్ ట్రాక్ . విజయ్ ఫ్యాన్స్ గత ఏడాది నుంచి లియో సినిమా ఓఎస్‌టీ కోసం ఎదురుచూస్తున్నారు. కానీ అది ఇప్పటికీ విడుదల కాలేదు. మరోవైపు, ఇటీవల రిలీజ్ అయిన రజనీకాంత్ కూలీ సినిమాకు మాత్రం సెప్టెంబర్ 10న ఓఎస్‌టీ రిలీజ్ చేస్తున్నట్లు అనిరుధ్ అధికారికంగా ప్రకటించారు. దీంతో అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ సినిమాని నిర్లక్ష్యం చేస్తూ, రజనీకాంత్ సినిమాకు ప్రాధాన్యం ఇస్తున్నాడు. లియో కోసం ఎలాంటి శ్రద్ధ పెట్టడంలేదని స్పష్టంగా తెలుస్తోంది అంటూ వారు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు.ఈ మధ్యకాలంలో స్టార్ హీరోల సినిమాలకు ఓఎస్‌టీ విడుదల చేయడం ఒక ట్రెండ్ అయింది. అభిమానులు ఆ మ్యూజిక్ ట్రాక్‌లను ఉపయోగించి సోషల్ మీడియాలో ఫ్యాన్ వీడియోలు చేయడం, సినిమాపై మళ్లీ చర్చ మొదలు పెట్టడం వల్ల సినిమా బజ్ కూడా పెరుగుతుంది. అందుకే ప్రతి హీరో అభిమానులు మ్యూజిక్ డైరెక్టర్లను ఒత్తిడి చేస్తున్నారు. లియో సినిమాలో అనిరుధ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇప్పటికే మంచి హైప్ తెచ్చుకుంది. అందుకే అభిమానులు ఓఎస్‌టీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కూలీ సినిమా థియేటర్స్‌కి వచ్చి నెల కూడా కాకముందే ఓఎస్‌టీని రిలీజ్ చేయడం రజనీకాంత్ అభిమానులకు పండగ వాతావరణం కలిగించింది. అయితే అదే ఉత్సాహాన్ని విజయ్ అభిమానులు పొందలేకపోతుండటంపై వారు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. “ఎందుకు లియో ఓఎస్‌టీ ఇంకా రాలేదు? ఇదే ప్రశ్న ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.



ఎంతగా కోరినా అనిరుధ్ స్పందించడం లేదని విజయ్ అభిమానులు ఆరోపిస్తున్నారు. ఇక కూలీ ఓఎస్‌టీ రిలీజ్‌తో మరోసారి ఈ చర్చ మళ్లీ హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పటికీ అయినా అనిరుధ్ లియో ఓఎస్‌టీ విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా లేదా అనేది చూడాలి. చేయకుంటే మాత్రం విజయ్ అభిమానుల విమర్శలు మరింత తీవ్రమవడం ఖాయం.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794